


శనివారం 3 అక్టోబర్ 2026 పేజీలు : 8


# లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యం



# సింగరేణి అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన మాజీ కార్మికుల ఆరోగ్యానికి భరోసా ఏదీ?






- విశ్రాంత అధికారులకు రూ.25 లక్షలు.. కార్మికులకు రూ.8 లక్షలేనా?
- రూ.10 లక్షలకు పెంచుతామన్న ఉపముఖ్యమంత్రి హామీ ఏమైంది?
- రూ.25 లక్షలకు పెంచాలని విశ్రాంత ఉద్యోగుల డిమాండ్

## జై జవాన్.. జై కిసాన్' స్ఫూర్తితో
# రైతులకు గౌరవం



- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ
- లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రైతులను సన్మానం

# ప్రకృతిని కాపాడే అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



# సేవా జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలి**

**బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ఈ నెల 7న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సేవా జ్యోతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని, నిరంతరాయంగా ప్రజాసేవలో కొనసాగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో సేవా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సేవా జ్యోతి కార్యక్రమం అనంతరం వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, వివిధ పథకాల లబ్ధిదారులు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంచిర్యాల కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, కార్యక్రమ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, కమలాకర్ రావు, జిల్లా కార్యదర్శులు వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు సుధీర్ గౌడ్, బీసీ మోర్చా అధ్యక్షుడు ఆకుల అశోక్ వర్ధన్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ రాథోడ్, కర్మల జోన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు, సీనియర్ నాయకుడు దేవర్నేని సంజీవరావు, సోషల్ మీడియా కన్వీనర్ జయరాం రావుతో పాటు మండల, పట్టణ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్‌టీఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఈ నెల 6వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం 2005 అమలును జిల్లాలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయనున్న జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలను నామినేషన్ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మెరుగుపరిచే లక్ష్యంతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలకు నామినేషన్ రోటేషన్ పద్ధతిలో సభ్యులుగా అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టీఐ కార్యకర్తలు కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ఈ నెల 6వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులను మంచిర్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి/జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ)కు వ్యక్తిగతంగా అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టీఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ఆర్‌టీఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా



దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు.

## మహాత్మా బాటలో నడిచి భావి భారతాన్ని నిర్మించాలి

**మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య పోరాటంలో భారత ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి, ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్రాల బహిష్కరణ వంటి ఉద్యమాలతో స్వాతంత్ర్య పోరాటాన్ని ఉవ్వెత్తున నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మహాత్ముడు చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో నడుస్తూ భావి భారతాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న గాంధీ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి దివాకర్ రావు పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీజీ దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యవాదులు గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాలని, ప్రజలకు సేవ చేయడమే నిజమైన భాగ్యమన్నారు. గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, గాదె సత్యం, రవీందర్ రెడ్డి, మంచిర్యాల కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వియత్నాం విద్యా విధాన అధ్యయనానికి ఎంపికైన శ్రీకాంత్.



**జన్నారం,అక్టోబర్2 (ప్రజాజ్యోతి)** విదేశీ విద్య విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఉపాధ్యాయుల జాబితాలో జన్నారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పొనకల్ లో ఎస్జిటిగా విధులు నిర్వహిస్తున్న కస్తూరి శ్రీకాంత్ చోటు దక్కించుకున్నారు. ప్రభుత్వం విదేశీ విద్య అధ్యయనంలో భాగంగా ఫిన్లాండ్, వియత్నాం వంటి దేశాలకు ఉపాధ్యాయులను పంపుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వియత్నాంలోని విద్యా విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ఉపాధ్యాయుల జాబితాలో జన్నారం మండల కేంద్రానికి చెందిన కస్తూరి శ్రీకాంత్ ఎంపికయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు వినూత్నమైన పద్ధతిలో బోధన అందిస్తూ, సమాజ సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేయడమే కాకుండా జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో రిసోర్స్ పర్సన్ గా, జాతీయ స్థాయి దీక్ష పోర్టల్ లో కంటెంట్ క్రియేటర్ గా ఉన్నారు. గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా అందుకున్నారు వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని జిల్లా విద్యాధికారి నేతృత్వంలోని కమిటీ విదేశీ విద్య అధ్యయనానికి ఎంపిక చేసింది ఈ సందర్భంగా పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఎంఈఓ రాజేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్న, ఉపాధ్యాయులు రాజేశం, వనిత, సుజాత విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కస్తూరి శ్రీకాంత్ మాట్లాడుతూ తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో నాకు ఈ అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని,ఈ పర్యటనలో వియత్నాం దేశ విద్యా విధానాలను, పద్ధతులను సమగ్రంగా అధ్యయనం చేసి ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేస్తానని తెలిపారు.

## ధర్మారంలో హర్ ఘర్ జల్ జల్ అర్పణ్ దివస్ వేడుకలు




**జన్నారం,అక్టోబర్2(ప్రజాజ్యోతి)**జల్ జీవన్ మిషన్ లో భాగంగా మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీలో శుక్రవారం రోజున హర్ ఘర్ జల్ – జల్ అర్పణ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ,ధర్మారం సర్పంచ్ ఆత్రం గోదావరి, మిషన్ భగీరథ ఏఈఈ నందన వర్మ పంచాయతీ కార్యదర్శి సర్వ జలంధర్‌లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సర్పంచ్ ఆత్రం గోదావరి లు మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ మరియు ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించడం, నీటి వనరులను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటిని అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జల్ బంధన్, జల్ సంకల్ప్, జల్ వాక్ మరియు జల్ అర్పణ్ కార్యక్రమాలను నిర్వహించారు.

# ఎంప్లాయిమెంట్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి మంచి పేరు తీసుకువచ్చారు

**జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**పదవీ విరమణ పొందిన యతిపతి రమేష్ బాబు దంపతులకు ఘన సన్మానం**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ఎంప్లాయిమెంట్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన టీఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యతిపతి రమేష్ బాబు, ఆయన సతీమణిని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు సంద అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, యతిపతి రమేష్ బాబు ఎంప్లాయిమెంట్ శాఖలో సుదీర్ఘకాలం ఉత్తమ సేవలందించి ఆ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. అదేవిధంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తూ సంఘ అభివృద్ధికి అందించిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులు, మనవళ్లు, మనవరాళ్లతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, జిల్లా మాజీ కార్యదర్శి పుప్పాల హనుమంతరావు, జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ఆచరణీయం

**జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సమావేశ మందిరంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి. చంద్రయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను అనుసరిస్తూ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, దేశసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజాసేవలో నిజాయితీ, బాధ్యత, పారదర్శకత వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలు స్ఫూర్తిదాయకం

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 2, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** జాతిపిత మహాత్మా గాంధీజీ, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జిల్లా నాయకులతో కలిసి గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాటాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, సత్యం, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీజీ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశం కీలక పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన లాల్ బహదూర్ శాస్త్రి.. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికుల్లో, రైతుల్లో స్ఫూర్తిని నింపారని తెలిపారు. దేశ రక్షణతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ దేశ పునర్నిర్మాణానికి శాస్త్రి చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు, కార్యక్రమ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు పట్టి కృష్ణ, జోగుల శ్రీదేవి, అక్కల రమేష్, కమలాకర్ రావు, జిల్లా కార్యదర్శులు వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సుదీర్ గౌడ్, బీసీ మోర్చా అధ్యక్షుడు ఆకుల అశోక్ వర్ధన్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్ రాథోడ్, కర్మల జోన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు, సీనియర్ నాయకుడు దేవర్నేని సంజీవరావు, సోషల్ మీడియా కన్వీనర్ జయరాం రావుతో పాటు మండల, పట్టణ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడాలి

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ నగర్‌లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం సాగించి, భారతదేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ జీవితం, ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో పయనిస్తూ సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా, శాంతియుతంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ మహాత్మా గాంధీ 157వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, సలహా దారుడు ఎం. అంజయ్య, జిల్లా, పట్టణ నాయకులు చెన్న రాజిరెడ్డి, పోతురాజుల చంద్రయ్య, నల్లతీగల ఓదెల, ఇందూరి రామన్న, ఎల్. శంకర్‌రావు, లక్కాకుల లచ్చన్న, మోతుకూరి రాంబాబు, దోరిశెట్టి పోచయ్య, గుడి శంకర్, మచ్చ రాజేశ్వర్, ఎం. రామన్న, ముత్యం గంగాధర్, సుతారి భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్.. జై కిసాన్' స్ఫూర్తితో రైతులకు గౌరవం

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ

## లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా రైతులను సన్మానం



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని చెన్నూరు మండలంలోని సుద్దాల గ్రామంలో శుక్రవారం రైతులను ఘనంగా సన్మానించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు కౌన్సిలర్ శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రైతులకు శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను, రైతుల పట్ల ఆయనకు ఉన్న గౌరవాన్ని గుర్తు చేసుకున్నారు. 1904 అక్టోబర్ 2న ఉత్తరప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించిన లాల్ బహదూర్ శాస్త్రి చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, నిజాయితీ, నిరాడంబరత వంటి విలువలకు ప్రాధాన్యత ఇచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలు జీవితం అనుభవించిన ఆయన, స్వాతంత్ర్యానంతరం దేశ రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 1964లో భారతదేశ రెండో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశానికి విశిష్టమైన సేవలు అందించారు. దేశం ఆహార కొరతను ఎదుర్కొంటున్న సమయంలో రైతుల ప్రాధాన్యతను గుర్తించిన శాస్త్రి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడంతో పాటు దేశ రక్షణలో సైనికుల పాత్రను ప్రజలకు చాటిచెప్పారు. 1965లో ఆయన ఇచ్చిన 'జై జవాన్.. జై కిసాన్' నినాదం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపింది. దేశ సరిహద్దులను కాపాడే సైనికులు, దేశ ప్రజలకు అన్నం అందించే రైతులు దేశానికి రెండు కీలక బలాలుగా నిలుస్తారని ఈ నినాదం చాటి చెప్పింది. నేటికీ ఈ నినాదం దేశభక్తికి, రైతుల గౌరవానికి ప్రతీకగా నిలిచింది. లాల్ బహదూర్ శాస్త్రి తన పదవిలో ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ అత్యంత సాధారణ జీవనశైలిని కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితమయ్యారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి, క్రమశిక్షణకు ఆయన ప్రతీకగా నిలిచారని నాయకులు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, దేశ ఆహార భద్రత, సైనికుల గౌరవం వంటి అంశాలకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు ఎండనకా, వాననకా కష్టపడుతున్న రైతుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం లాల్ బహదూర్ శాస్త్రికి అందించే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతుల అభివృద్ధితోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజశేఖర్, శంకర్, సత్యం, రాజన్న, వెంకటేష్, రాజేష్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బోనస్ (పిఎల్ఆర్ ) పై కోల్ ఇండియా, జాతీయ సంఘాల తో నేడు కీలక భేటీ

### కోల్ ఇండియాతో పాటు సింగరేణి కార్మికుల్లో పెరిగిన ఉత్కంఠ

### గతేడాది రూ.1.03 లక్షలు.. ఈసారి ఎంత మేరకు పరిగెనో ...??

### కాంట్రాక్ట్ కార్మికులకూ దీన్ని వర్తింపజేయాలని సూచన

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా,సింగరేణి పరిధిలోని నాన్ ఎగ్జిక్యూటివ్ కార్మికులకు చెల్లించే పనితీరు ఆధారిత ప్రోత్సాహక బహుమతి (పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్ ))పై నేడు జరగనున్న కీలక సమావేశంపై కోల్ ఇండియాతో పాటు సింగరేణి కార్మికుల్లో ఉత్కంఠ పెరగడమే కాకుండా కార్మికుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. చర్చల్లో పాల్గొననున్న ఐదు జాతీయ కార్మిక సంఘాలు ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, బి ఎం ఎస్, సిఐటియులు వంత మేరకు పెంచడానికి కృషి చేస్తాయి అనేది ఒకవేళ చర్చలు సఫలంగా జరిగితే తేలిపోనున్నది. జాతీయ కార్మిక సంఘాలు కూడా కార్మికులకు న్యాయమైన ఎక్కువ శాతం బోనస్ అనగా పి ఎల్ ఆర్ ను ఇప్పించడానికి విశ్వ ప్రయత్నాలు చేయడానికి సిద్ధమయ్యాయి. గత ఏడాది ఒక్కో కార్మికుడికి రూ.1,03,000 పిఎల్ఆర్ బోనస్ ను చెల్లించగా, 2025--26 సంవత్సరానికి ఎంత మొత్తం ప్రకటిస్తారన్నది ఉత్కంఠగా మారింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం, బొగ్గు ఉత్పత్తి--ఉత్పాదకతలో కార్మికుల పాత్ర, సంస్థ ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈసారి పిఎల్ఆర్ ను గణనీయంగా పెంచాలని కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని కోరే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రతి కార్మికుడికి రూ.1,50,000 బోనస్ చెల్లించేలా సమావేశంలో చర్చించాలని కార్మిక వర్గాల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోంది. గతేడాది రూ.1.03 లక్షలు చెల్లించిన నేపథ్యంలో ఈసారి రూ.1.08 లక్షల నుంచి రూ.1.10 లక్షల వరకు పెరిగే అవకాశం ఉందన్న అంచనాలు ఇప్పటికే వినిపిస్తున్నాయి. అయితే తుది మొత్తం మాత్రం యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య జరిగే చర్చల అనంతరం అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. కోల్ ఇండియా పిఎల్ఆర్ పై తీసుకునే నిర్ణయం సింగరేణి కార్మికుల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. కోల్ ఇండియాలో పిఎల్ఆర్ నిర్ణయం అనంతరం సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్‌పై కూడా చర్చలు జరిగే అవకాశం ఉండటంతో కార్మికులు ఈ సమావేశం ఫలితంపై దృష్టి సారిస్తున్నారు. కోల్ ఇండియాలో నిర్ణయించే మొత్తం సింగరేణిలో బోనస్ చర్చలకు ఒక ముఖ్యమైన అంశంగా మారే అవకాశం ఉందని కార్మిక వర్గాలు భావిస్తున్నాయి. కాగా ఈ బొగ్గు రంగం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కూడా తమకు కూడా దీన్ని వర్తింపజేయాలని కోరుతుతున్నారు .సింగరేణి సంస్థ ఉత్పత్తిలో కాంట్రాక్ట్ కార్మికులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి కూడా తగిన బోనస్ ప్రయోజనం కల్పించే అంశాన్ని సంబంధిత కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలని పరిశీలకులు సూచిస్తున్నారు. శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమాన్ని కూడా చర్చల్లో ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. మొత్తంగా, పెరిగిన ధరలు, జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని 2025--26 సంవత్సరానికి ఒక్కో కార్మికుడికి రూ.1.50 లక్షలఅందించేలా నేటి సమావేశంలో కార్మిక సంఘాలు బలంగా తమ డిమాండ్‌ను వినిపించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నేటి చర్చల్లో కార్మికులకు అనుకూలంగా ఎలాంటి నిర్ణయం వెలువడుతుందన్నదానిపై కోల్ ఇండియా, సింగరేణి కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది.



# రెండు డీఏల విడుదలకు క్యాబినెట్ ఆమోదం.. ప్రభుత్వానికి కృతజ్ఞతలు

## టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ కరువు భత్యాల (డీఏ) విడుదలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపుతూ రెండు డీఏలను విడుదల చేయాలని నిర్ణయించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల టీఎన్జీవో భవన్‌లో శుక్రవారం ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి టీఎన్జీవో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు సంద అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ప్రభుత్వ పెద్దలకు మంచిర్యాల జిల్లా టీఎన్జీవో సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు డీఏలను ప్రకటించడం ఉద్యోగులకు ఊరటనిచ్చే పరిణామమని అన్నారు. సుమారు 210 ఉద్యోగ సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి తెలంగాణ ఉద్యోగుల జేఏసీ (టీజీఈజేఏసీ)గా ఏర్పాటు చేసి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పటిష్టమైన నాయకత్వంతో కృషి చేసిన నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. టీజీఈజేఏసీ చైర్మన్, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్‌తో పాటు జేఏసీ నాయకత్వం చేసిన కృషి అభినందనీయమన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నో ఇబ్బందులు, విమర్శలు ఎదురైనా గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని కొనసాగించి ఈ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు .మిగతా సమస్యలను కూడా పరిష్కరించాలన్నారు .రెండు డీఏల విడుదలతో పాటు ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న మిగతా సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శ్రీహరి కోరారు. ముఖ్యంగా పీఆర్సీ నివేదికను తెప్పించుకొని 51 శాతం ఫిట్‌మెంట్‌తో నూతన వేతన స్కేళ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిగిలిన పెండింగ్ డీఏలను విడుదల చేయడంతో పాటు, పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలిగించేలా అన్ని బిల్లులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డుల అమలులో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ సంఘాల జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు రెండు డీఏలను ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్నమల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల గురించి ఆలోచించొద్దు భవిష్యత్తుపై దృష్టి పెట్టండి

**జిల్లా కలెక్టర్ కె హరిత**




**ఆసిఫాబాద్ , అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జైలును శుక్రవారం సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనూష, అదనపు ఎస్పీ చిత్తరంజన్, జనకాపూర్ జైలు జైలర్ ప్రదీప్తో కలిసి ఆమె జైలులోని ఖైదీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన తప్పుల గురించి ఆలోచిస్తూ బాధపడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఖైదీలకు సూచించారు. జనకాపూర్ జైలులో ఉన్న కాలాన్ని సద్వినియోగం చేసుకుని సత్ప్రవర్తనతో మెలిగితే, బయటకు వెళ్లిన తర్వాత కుటుంబం, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని తిరిగి ప్రారంభించవచ్చన్నారు.జనకాపూర్ జైలులో ఖైదీలకు అందిస్తున్న వివిధ రకాల ఉపాధి, వృత్తి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ శిక్షణలు ఉపాధి పొందేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.ప్రస్తుత జైళ్లలో ఖైదీలకు గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. గాలి, నీరు, వెలుతురు, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణతో పాటు అవసరమైన ప్రాథమిక వసతులు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యపై ఆసక్తి ఉన్న ఖైదీలకు ఓపెన్ స్కూలింగ్, దూరవిద్య, ఓపెన్ యూనివర్సిటీ కోర్సుల ద్వారా ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ఖైదీలు జైలు వాతావరణాన్ని సానుకూలంగా మలుచుకుని సన్మార్గంలో పయనించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఖైదీలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తేవాలి

**అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్**




**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే–ఐజేయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం (అక్టోబర్ 2) జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించారు.ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి వివేకానంద చౌక్ మీదుగా గాంధీ చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం గాంధీ చౌక్ వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులకు రోజురోజుకూ రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతన వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త లేబర్ కోడ్‌లలో రద్దయిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు.అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడపా సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, చంద్రకాంత్, నవీన్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వేణుగోపాల్, వారణాసి శ్రీనివాస్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అడవిలో నడవడం గొప్ప వ్యాయామం- ఆరోగ్యానికి మేలు. ఎఫ్ డి ఓ రామ్మోహన్



**జన్నారం,అక్టోబర్2(ప్రజాజ్యోతి)** వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా అటవీశాఖ డివిజనల్ అధికారి రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారు జామున నేచర్ వాక్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటలకు గేట్ నెంబర్ 1 నుండి వాకర్స్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నాలుగు కిలోమీటర్లు అడవిలోకి నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఎఫ్డివో రామ్మోహన్ మాట్లాడుతూ అడవిలో నడవడం గొప్ప వ్యాయామని,మంచి ఆక్సిజన్ లభించడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు అని అన్నారు.ప్రశాంతమైన వాతావరణం వలన ఒత్తిడిని తగ్గిస్తుందని, అడవిలో నడవడం మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని ఇంకా చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు. అలాగే అడవిలో చేపట్టిన అభివృద్ధి పనులను, వన్యప్రాణుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వాలీ, డిప్యూటీ రేంజ్ అధికారిని పి. మమత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి నాయక్ మరియు పలువురు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్ ఫేజ్--2 స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంచిర్యాల కార్పొరేషన్‌లో పలు డివిజన్లలో పర్యటన

**కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణపై దిశానిర్దేశం**



**మంచిర్యాల, 2, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సర్ ఫేజ్--2 స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల కార్పొరేషన్‌తో పాటు నస్పూర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర కార్యాలయం బీఎల్ఏ--1 తోట మల్లికార్జున ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల సవరణపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కొత్త ఓటర్లను గుర్తించి ఫారం--6 ద్వారా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నోటీసులు అందుకున్న ఓటర్లను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన ఓటర్లను గుర్తించి, ఫారం--8 ద్వారా వారి వివరాలను సరిచేయాలని దిశానిర్దేశం చేశారు. నస్పూర్ జోన్ పరిధిలోని దొరగారిపల్లె, రాజీవ్ నగర్, వేముల బస్తీ, తిలక్ నగర్, చున్నంబట్టి ఏరియా, నస్పూర్ ప్రాంతాల్లో పర్యటించి ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఓటర్లకు అవసరమైన సూచనలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ ప్రధాన కార్యదర్శి బూర్ల చిరంజీవి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి బల్ల రవి, దాసరి కనకయ్య, బీఎల్ఏ--2 దాసరి హర్ష, బోరె శ్రీనివాస్, బలిజపల్లి తిరుపతి, శ్రీధర్, మహేష్, రౌతు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**-- గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. హరిత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. శాంతి, అహింస, సత్యం మార్గాలను అనుసరిస్తూ దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. గాంధీజీ జీవితాన్ని, ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సమాజంలోని రుగ్మతల నిర్మూలనతో పాటు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అనిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కలెక్టరేట్ ఏవో కిరణ్, జడ్పీసీఈవో లక్ష్మీనారాయణ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి నదీముద్దీన్‌తో పాటు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాల బాటలో యువత అహింసా మార్గమే ఆదర్శం

**గాంధీ ఆశయాల స్ఫూర్తితో యువజన కాంగ్రెస్**

**గాంధీ జయంతి వేడుకల్లో యువజన కాంగ్రెస్**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** గాంధీ జయంతి సందర్భంగా ఆసిఫాబాద్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను స్మరించుకున్నారు. గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అహింసా మార్గమే ఆదర్శమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాంకిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పల కృష్ణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఏలగల సాయి, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఇగురపు సంతోష్, యువజన కాంగ్రెస్ నాయకుడు అబ్బు అతిక్ తదితరులు పాల్గొన్నారురు ప్రశాంతమైన వాతావరణం వలన ఒత్తిడిని తగ్గిస్తుందని,అడవిలో నడవడం మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని,ఇంకా చాలా లాభాలు ఉన్నాయని తెలిపారు. అలాగే అడవిలో చేపట్టిన అభివృద్ధి పనులను, వన్యప్రాణుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వాలీ, డిప్యూటీ రేంజ్ అధికారిని పి. మమత, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రవి నాయక్ మరియు పలువురు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీ, శాస్త్రి చేసిన సేవలు వెలకట్టలేనివి

**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**టీఎన్జీవో భవన్‌లో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు**




**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చేసిన సేవలు వెలకట్టలేనివని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కొనియాడారు. జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, గాంధీజీ సత్యం, అహింస మార్గాలను, శాస్త్రిజీ దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్నమల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు తిరుపతి, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మంచిర్యాల యూనియన్ ఉపాధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.



**జన్నారం,అక్టోబర్2(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాలలో జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జక్కు భూమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో ఉన్న జాతిపిత గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత గాంధీజీ సత్యం, అహింస మార్గాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల పెనుగుణంగా యువత అమృత సాగాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ,మండల నాయకులు, మండల ఆర్యవైశ్య సంఘం,వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పొనకల్ గ్రామపంచాయతీ లో ప్రత్యేక గ్రామసభ



**జన్నారం,అక్టోబర్2(ప్రజాజ్యోతి)**జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం రోజున జన్నారం మండలం లోని పొనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జక్కు సుప్మ భూమేష్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ జక్కు సుప్మ భూమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు.గ్రామసభలో గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు, వివిధ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. గాంధీజీ చూపిన బాటలో గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ జక్కు సుప్మ భూమేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు, పంచాయతీ ఈవో రేగొండ రాహుల్, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సిబ్బంది, ఏఎన్ఎం సిబ్బంది, ఫైర్, పోలీస్, విద్యాశాఖ, వ్యవసాయ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి మాడిపల్లి సత్యం సస్పెన్షన్

**పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘన నేపథ్యంలో చర్యలు**

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా నాయకత్వాన్ని బహిరంగంగా విమర్శిస్తూ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన నేపథ్యంలో మాడిపల్లి సత్యంను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బీజేపీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ బాధ్యతల్లో ఉన్న మాడిపల్లి సత్యం పార్టీ నాయకత్వంపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నట్లు పార్టీ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలో షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఆయన ఎలాంటి సంజాయిషీ సమర్పించలేదని తెలిపారు. పదేపదే పార్టీ నాయకులు, నాయకత్వంపై బహిరంగ విమర్శలు చేయడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ఉండటంతో పాటు పార్టీ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా ఉందని పార్టీ నాయకత్వం భావించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు మాడిపల్లి సత్యంను పార్టీ నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎనగందుల కృష్ణమూర్తి వెల్లడించారు. ఈ సస్పెన్షన్ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు.

# సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మాగాంధీ చేసిన త్యాగాలు

**గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి**

**మంచిర్యాల గాంధీ పార్క్‌లో మహాత్మా గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల నివాళులు**





**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు, పోరాటం యావత్ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పోషించిన కీలక పాత్రను, దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, జిల్లా మైనారిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ ఖలీద్, పలువురు కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ను మరింత బలోపేతం చేయాలి

**కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారంలో భాగస్వాములను కావాలి**

**మిర్యాల రాజిరెడ్డి, అధ్యక్షులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)**

**తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కమిటీల్లో శ్రీరాంపూర్ ఉద్యోగులకు కీలక పదవులు**



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)ను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారంలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని వివిధ గనుల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర, ఏరియా బ్రాంచ్ కమిటీల్లో వివిధ పదవులు కల్పించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాలు జారీ చేశారు. కార్మికుల సంక్షేమం పట్ల నిబద్ధతను గుర్తించి, యూనియన్ సంస్థాగత కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో నూతన బాధ్యతలు అప్పగించినట్లు నియామక పత్రాల్లో పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన నాయకులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వహించాలని, కార్మికుల న్యాయమైన సమస్యలు, హక్కులు, సంక్షేమ ప్రయోజనాలను యాజమాన్యం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. యూనియన్ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ, ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి పనిచేస్తూ కార్మికులకు అవసరమైన సహకారం అందించాలని, యూనియన్ గౌరవాన్ని కాపాడుతూ సంస్థ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకాల్లో భాగంగా శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గనిలో పనిచేస్తున్న నీలం సదయ్యను కేంద్ర కార్యవర్గ సభ్యుడిగా, ఆర్కే-5 ఇంక్లైన్‌లో పనిచేస్తున్న రామిడి మహేందర్‌రెడ్డిని శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శిగా, ఐకె ఓసీలో పనిచేస్తున్న గోగర్ల గోపాల్‌ను శ్రీరాంపూర్ బ్రాంచ్ సహాయ కార్యదర్శిగా నియమించారు. ఐకె ఓసీలో పనిచేస్తున్న ఆకుల సతీష్‌కు ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొండ వెంకటేష్ (ఎం.వి. డ్రైవర్), గండు రాజు (మున్షీ ఆర్కే-ఎన్‌టీ), తుర్రం శ్రీకాంత్ (కోల్ కట్టర్, ఐకే-1ఏ), కొల్లూరు మనోహర్ (పీవోపీ, ఐకే ఓసీ)లను నియమించారు. శ్రీరాంపూర్ ఏరియా కార్యవర్గ సభ్యుడిగా రామెంకి మల్లయ్య (ఎస్ఎంఎస్)కు అవకాశం కల్పించారు. ఈ నియామకాలకు సహకరించిన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు బండి రమేష్‌లకు నూతనంగా పదవులు పొందిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, యూనియన్ అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు.

# సింగరేణి అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన మాజీ కార్మికుల ఆరోగ్యానికి భరోసా ఏదీ?

### విశ్రాంత అధికారులకు రూ.25 లక్షలు.. కార్మికులకు రూ.8 లక్షలేనా?

### రూ.10 లక్షలకు పెంచుతామన్న ఉపముఖ్యమంత్రి హామీ ఏమైంది?

### రూ.25 లక్షలకు పెంచాలని విశ్రాంత ఉద్యోగుల డిమాండ్

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** బొగ్గు గనుల్లో చెమటోడ్చి.. ప్రాణాలను పణంగా పెట్టి.. సింగరేణి అభివృద్ధికి పునాదులుగా నిలిచిన మాజీ కార్మికుల ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై లేదా? సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి, పదవీ విరమణ అనంతరం అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న విశ్రాంత ఉద్యోగులకు వైద్య సదుపాయాల విషయంలో తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఒకవైపు విశ్రాంత అధికారులకు రూ.25 లక్షల వరకు సీపీఆర్ఎంఎస్ వైద్య పరిమితి అమలు చేస్తున్నట్లు పేర్కొంటుండగా, మరోవైపు విశ్రాంత కార్మికులకు మాత్రం రూ.8 లక్షల పరిమితి కొనసాగుతుండటంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఆరోగ్య సంరక్షణ విషయంలో ఈ వ్యత్యాసం ఎందుకని విశ్రాంత ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

**బొగ్గు గనుల్లో కష్టాలు.. జీవితాంతం అనారోగ్య సమస్యలు...!**

సింగరేణి అంటే కేవలం బొగ్గు ఉత్పత్తి, లాభాలు, రికార్డులు మాత్రమే కాదు. భూగర్భ గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేసిన వేలాది మంది కార్మికుల శ్రమ, త్యాగాలు, ఎన్నో కుటుంబాల కన్నీటి గాథలు కూడా సింగరేణి చరిత్రలో అంతర్భాగమే. బొగ్గు దుమ్ము, భూగర్భ వాతావరణం, కఠినమైన పని పరిస్థితుల మధ్య దశాబ్దాలపాటు విధులు నిర్వర్తించిన అనేక మంది కార్మికులు పదవీ విరమణ తర్వాత కూడా అనారోగ్య సమస్యలతో పోరాడుతున్నారు. సంస్థ అభివృద్ధి కోసం తమ జీవితాల్లోని విలువైన సంవత్సరాలను అంకితం చేసిన ఈ కార్మికులు వృద్ధాప్యంలో ప్రశాంతంగా జీవించాల్సిన సమయంలో వైద్య ఖర్చులను ఎలా భరించాలనే ఆందోళనకు గురవుతున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. ఆసుపత్రుల్లో చికిత్సలు, శస్త్రచికిత్సలు, దీర్ఘకాలిక వ్యాధులకు అయ్యే ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత వైద్య పరిమితి సరిపోవడం లేదని పలువురు విశ్రాంత ఉద్యోగులు పేర్కొంటున్నారు.

**రూ.10 లక్షలకు పెంపు హామీ ఏమైంది....?**

విశ్రాంత ఉద్యోగుల వైద్య సమస్యలపై స్పందించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క రెండేళ్ల క్రితమే సీపీఆర్ఎంఎస్ వైద్య పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే విషయమై హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆశించిన పురోగతి కనిపించడం లేదని విశ్రాంత ఉద్యోగులు ఆవేదన




వ్యక్తం చేస్తున్నారు. ఈ హామీ అమలు కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నామని, కనీసం ప్రకటించిన మేరకైనా వైద్య పరిమితిని పెంచి తమకు ఊరట కల్పించాలని కోరుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత కార్మికులకు వైద్య సదుపాయాలు అత్యవసరమైన సమయంలో నిర్ణయాలు ఆలస్యం కావడం ఆందోళన కలిగిస్తోందని చెబుతున్నారు. హామీలకు పరిమితం కాకుండా వాటిని ఆచరణలోకి తీసుకురావాలని, వైద్య భద్రతకు సంబంధించిన అంశాన్ని అత్యవసరంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**అధికారులకు రూ.25 లక్షలు.. కార్మికులకు ఎందుకు తక్కువ....?**

సింగరేణిలో విధులు నిర్వర్తించిన అధికారులు, కార్మికులు సంస్థ పురోగతిలో తమవంతు పాత్ర పోషించారు. అయితే పదవీ విరమణ అనంతరం వైద్య సహాయం విషయంలో మాత్రం వేర్వేరు పరిమితులు ఉండటంపై విశ్రాంత కార్మికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు రూ.25 లక్షల వైద్య పరిమితి వర్తించే విధానం ఉన్నప్పుడు, భూగర్భ గనుల్లో కష్టతరమైన విధులు నిర్వర్తించిన కార్మికులకు కూడా అదే స్థాయిలో వైద్య భరోసా కల్పించడంలో ఉన్న ఇబ్బందులేమిటని ప్రశ్నిస్తున్నారు. వైద్య అవసరాలు హోదాను బట్టి మారవని, అనారోగ్యం వచ్చినప్పుడు చికిత్స పొందే హక్కు ప్రతి విశ్రాంత ఉద్యోగికీ సమానంగా అవసరమని వారు పేర్కొంటున్నారు. పదవీ విరమణ చేసిన కార్మికుల ఆర్థిక పరిస్థితి, వయస్సు, పెరుగుతున్న వైద్య ఖర్చులను దృష్టిలో ఉంచుకుని సీపీఆర్ఎంఎస్ పరిమితిని కనీసం రూ.10 లక్షలకు తక్షణమే పెంచడంతోపాటు, అధికారులతో సమానంగా



రూ.25 లక్షలకు పెంచే అంశాన్ని కూడా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

**లాభాల్లోనే కాదు.. సంక్షేమంలోనూ గుర్తింపు ఇవ్వాలి...!**

సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి, ఆదాయంలో కార్మికుల శ్రమకు ప్రత్యేక స్థానం ఉంది. సంస్థ లాభాలు, ప్రగతి గురించి చర్చించే సందర్భాల్లో కార్మికుల కృషిని గుర్తిస్తున్నట్లుగానే, వారి పదవీ విరమణ అనంతర జీవితాల్లోనూ సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని విశ్రాంత ఉద్యోగులు కోరుతున్నారు. జీవితాంతం సంస్థకు సేవలందించిన వారికి వృద్ధాప్యంలో వైద్య ఖర్చుల భారం అదనపు సమస్యగా మారకూడదని అభిప్రాయపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం ఈ అంశంపై సమన్వయంతో నిర్ణయం తీసుకుని, వైద్య పరిమితి పెంపుపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేసి రూ.10 లక్షలకు పెంపును త్వరితగతిన ఖరారు చేయడంతోపాటు, విశ్రాంత కార్మికులకు కూడా రూ.25 లక్షల వైద్య పరిమితి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సింగరేణి అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన మాజీ కార్మికులకు పదవీ విరమణ అనంతరం అందాల్సింది కేవలం సానుభూతి కాదు.. గౌరవప్రదమైన జీవితం, అందుబాటులో ఉండే వైద్యం, భరోసానిచ్చే ఆరోగ్య భద్రత. మరి విశ్రాంత అధికారులకు, విశ్రాంత కార్మికులకు వైద్య సదుపాయాల విషయంలో ఉన్న ఈ వ్యత్యాసం ఎప్పుడు తొలగుతుంది? కార్మికుల ఆరోగ్య భద్రతకు సమాన ప్రాధాన్యం ఎప్పుడు లభిస్తుంది? అన్న ప్రశ్నలకు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

## సింగరేణి 2025--26 లాభాలు ప్రకటించాలి

**ఉద్యోగులకు రావాల్సిన లాభాల వాటాను వెంటనే ప్రకటించాలి**

**సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం (ఎస్ఓకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు బెడ్డల విజయకుమార్**

**కనీసం 35 శాతం లాభాల వాటా ఇవ్వాలి.. దసరాకు ముందే బోనస్ చెల్లించాలి**

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాలను వెంటనే ప్రకటించి, ఆ లాభాల్లో ఉద్యోగులకు రావాల్సిన వాటాను స్పష్టంగా వెల్లడించాలని సింగరేణి ఆపరేటర్స్ అండ్ కార్మిక సంఘం (ఎస్ఓకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు బెడ్డల విజయకుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఉద్యోగులు, కార్మికుల పాత్ర కీలకమని, వారి కష్టపడి పనిచేయడం వల్లే సంస్థ గణనీయమైన లాభాలను ఆర్జిస్తోందని పేర్కొన్నారు. అటువంటి ఉద్యోగులకు లాభాల వాటా చెల్లించే విషయంలో జాప్యం చేయడం సమంజసం కాదన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల ప్రకటనలో ఆలస్యం జరుగుతుండటంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొంటోందని తెలిపారు. సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను పరిగణనలోకి తీసుకుని, ఉద్యోగులకు న్యాయంగా దక్కాల్సిన వాటాను ప్రకటించాలని కోరారు. సింగరేణి లాభాల్లో ఉద్యోగులకు కనీసం 35 శాతం లేదా అంతకంటే ఎక్కువ వాటా ప్రకటించాలని, దసరా పండుగకు ముందే బోనస్ చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని బెడ్డల విజయకుమార్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల శ్రమకు తగిన గుర్తింపు లభించినప్పుడే సంస్థ అభివృద్ధిలో వారి భాగస్వామ్యానికి న్యాయం చేసినట్లవుతుందని పేర్కొన్నారు. లాభాల ప్రకటనపై జాప్యం చేయకుండా యాజమాన్యం వెంటనే స్పష్టత ఇవ్వాలని, ఉద్యోగుల హక్కుల సాధన కోసం సింగరేణి ఆపరేటర్స్ అండ్



కార్మిక సంఘం (ఎస్ఓకేఎస్) నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కుల వివక్షపై సమరభేరి

**దళితులు, గిరిజనుల హక్కుల కోసం పోరాటం ఉధృతం**

**హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తెలిపారు. కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, తాగునీరు, దుస్తులు, ప్లేట్లు, గ్లాసులు తదితర మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించాలని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కుల వివక్షతోపాటు పేదరికం, నిరుద్యోగం దళితుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సమస్యలపై అవగాహన పెంచుకుని ప్రశ్నించే గొంతుకలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్, డీవైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెండింగ్ వేతనాలు చెల్లించాలి.. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి**

**భీం ఏజెన్సీని తొలగించి కొత్త ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాలి**

**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పే స్లిప్‌లు, యూనిఫామ్ తదితర సమస్యలను పరిష్కరించాలని మెడికల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం మార్నింగ్ షిఫ్ట్ నుంచి విధులు బహిష్కరించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. భీం ఏజెన్సీ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెలా పీఎఫ్ మొత్తాలను సక్రమంగా జమ చేయాలని, అర్హులైన కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పే స్లిప్‌లు, నాణ్యమైన యూనిఫామ్‌లు అందించాలని కోరారు.ప్రస్తుత ఏజెన్సీని తొలగించి కొత్త ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించాలని, కార్మికుల సమస్యల పరిష్కారంలో సూపరింటెండెంట్ బాధ్యత వహించాలని అన్నారు. యూనియన్ ప్రతినిధులతో చర్చించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు తాళ్లపెల్లి దివాకర్‌గౌడ్, కార్యదర్శి భోగే ఉపేందర్, నాయకులు నీల, మమత, గంగాధర్, సితార్‌బేగ్, జ్ఞానేశ్వర్, రాధా, తిరుపతి, నరేందర్, సువర్ణ, అమృత, వాణి, ప్రమీల, మాధవితో పాటు పలువురు పాల్గొన్నారు. సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చారి ధర్నాకు మద్దతు తెలిపారు.



# కులం పేరుతో దూషించారంటూ ఫిర్యాదు

**మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపుపై బాధితుల ఆరోపణలు**

**డీఎస్పీని ఆశ్రయించిన మహిళలు.. సమగ్ర విచారణకు డిమాండ్**

**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖిరిడి పాఠశాలలో కుల వివక్షకు గురయ్యామని ఆరోపిస్తూ మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేసిన దళిత మహిళలు డీఎస్పీ బి.అశోక్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల సహకారంతో వారు ఫిర్యాదు సమర్పించారు.తమకు రావాల్సిన గౌరవ వేతనాలు చెల్లించలేదని, పొదుపు సంఘంలో జమ చేసిన సుమారు రూ.2 లక్షలను గ్రూపు సభ్యులు వినియోగించుకున్నారని మహిళలు ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు 14 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న తమను విధుల నుంచి తొలగించారని తెలిపారు. “మీరు మాల కులానికి చెందినవారు.. మీరు వండిన అన్నాన్ని విద్యార్థులు తినడం లేదు” అంటూ కులం పేరుతో దూషించారని ఆరోపించారు.ఈ వ్యవహారంపై గతంలో ఐకేపీ ఏపీఎం, వాంకిడి పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో డీఎస్పీని ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. గత ఏపీఎం డబ్బులు అడిగారని, ఇవ్వకపోవడంతో తమపై కక్ష సాధించారని కూడా ఆరోపించారు.

**సమగ్ర విచారణ జరపాలి**

ఖిరిడి పాఠశాలలో వచ్చిన కుల వివక్ష ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో బాధిత మహిళలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాఠశాలలో కుల వివక్షకు సంబంధించిన ఆరోపణలు రావడం ఆందోళనకరమన్నారు. ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పీఈటీ, గ్రూపు సభ్యులు, సంబంధిత ఏపీఎంపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రెగుంట కేశవరావు, డాక్టర్ అశోక్ మహుల్కర్, బానోత్ గోపాల్ నాయక్, ఇగరపు గణేష్, కొబ్రగడె గంగుబాయి, బాధిత మహిళలు మహత్మే సావిత్రిబాయి, వసాకే కమలాబాయి, వసాకే యమునాబాయి, జాడి సామల తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ పేరును చెరిపేస్తే.. పేదల హక్కులపై దెబ్బ!

**ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి..**

**గ్రామీణ కూలీలకు పని భరోసా కల్పించాలి: ఆత్రం సుగుణక్క**

**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ తదితరులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి సత్యం, అహింస, శాంతి మార్గాలను చూపిన మహనీయుడని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**ఉపాధి హక్కును బలోపేతం చేయాలి**

గాంధీజీ పేరుతో కొనసాగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ పేదలపై ప్రభావం చూపే అవకాశం ఉందని సుగుణక్క విమర్శించారు. గాంధీజీ పేరును తొలగించడంతోపాటు గ్రామీణ కూలీలకు ఉన్న ఉపాధి హక్కును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పని కోరిన గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించే హక్కు ఆధారిత వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే కేటాయింపులపై ఆధారపడే విధానం కంటే గ్రామీణ పేదలకు ఉపాధి హామీ కల్పించే వ్యవస్థను కొనసాగించాలని కోరారు. గ్రామీణ కూలీలు, పేద కుటుంబాలకు ఏడాది పొడవునా ఉపాధి భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు.



**గాంధీజీ పేరు కొనసాగించాలి**

మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, గాంధీజీ పేరును కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని సుగుణక్క తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాల్లో నడుస్తూ గ్రామీణ పేదల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, విశ్వనాథ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీమారావు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి ప్రసాద్, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రాన్, దుర్గం రవినాయక్, రమేష్, అనుమాండ్ల సాయి, దత్తు, నాగేష్, శంకర్ పటేల్, వినోద్, గురుమూర్తి, సంతోష్, మాజీ ఎంపీటీసీ సిడం తిరుపతి, రాము, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు బాలు, వెంకటేష్, సుధాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయుల డిమాండ్ల పుష్కారానికై

**గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే**

**ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'**

**జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం**

**ఆర్డీవో చే రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పణ**

**ఖానాపూర్ అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి )**దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ , ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్అండ్బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్మని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ దే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను



ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతోపాటు



ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, సాంకేత్ పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్ ,శ్రీనివాస్ తదితరులున్నారు

# కవ్వాల్ మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**జన్నారం,అక్టోబర్2(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ మత్స్య సహకార సంఘం నూతన కమిటీని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా లకావత్ బన్సీ నాయక్ ,ఉపాధ్యక్షులుగా భానోత్ అక్క, ప్రధాన కార్యదర్శిగా బోడ జలపతి నాయక్, డైరెక్టర్లు గా బాధావత్ శ్రీనివాస్ నాయక్, బోడ కొమురు నాయక్, బోడ విజయ్ కుమార్, రాథోడ్ దివరావు,లకావత్ బలిరామ్, లకావత్ తిరుపతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో మత్స్యకారులకు స్వర్ణ యుగం వస్తుందని, గ్రామంలోని కవ్వాల్ చెరువును అభివృద్ధి చేసి, ఎక్కువ చేప పిల్లలు విడుదల చేసి మత్స్యకారుల ఆదాయం పెంచేందుకు




కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సంఘం నూతన కమిటీని పలువురు అభినందించారు.

# ప్రజా పాలన కొనసాగాలంటూ మహా పాదయాత్ర

## ఆసిఫాబాద్‌లో ఘన స్వాగతం

**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** ప్రజా పాలన, సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపును కోరుతూ బంబర నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన మహా పాదయాత్ర శుక్రవారం ఆసిఫాబాద్‌కు చేరుకుంది. పట్టణానికి చేరుకున్న పాదయాత్రికులకు స్థానికులు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం యాత్రికులు హైదరాబాద్ వైపు పాదయాత్రను కొనసాగించారు.బంబర నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటున్నారు. మార్గమధ్యంలో ప్రజలను కలుస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ యాత్ర సాగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వానికి మద్దతుగా పాదయాత్ర చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసిఫాబాద్‌కు చేరుకున్న పాదయాత్రికుల



ను యూట్యూబర్ విజయ్‌కుమార్ అభినందించి, యాత్ర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే మా పోరాటం

సీఈసీ నియామక ప్రక్రియలో పారదర్శకత పెంచాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల , 2,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటమే తమ పోరాటమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో దేశం కోసం ప్రాణాలైనా ఇస్తా మంటూ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, దేశానికి ఎవరి ప్రాణత్యాగం అవసరం లేదని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటమే అసలైన బాధ్యతన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియపై ఎంపీ వంశీకృష్ణ పలు ప్రశ్నలు లేవనెత్తారు. 2023లో రూపొందించిన చట్టం ప్రకారం ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ప్రధానమంత్రి నామినేట్ చేసిన కేంద్ర కేబినెట్ మంత్రి సభ్యులుగా ఉంటారని గుర్తుచేశారు. ఈ నియామక ప్రక్రియలో మరింత పారదర్శకత, ఎన్నికల సంఘం స్వతంత్రతను బలోపేతం చేసే అంశాలపై పార్లమెంట్ సమగ్రంగా చర్చించాలని కోరారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఎన్నికల వ్యవస్థపై ఏకపక్ష ప్రభావం చూపలేని విధంగా నియామక వ్యవస్థ ఉండాలని, తద్వారా ఎన్నికల సంఘంపై ప్రజలకు మరింత విశ్వాసం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమైనప్పుడు సంబంధిత రాజ్యాంగ సంస్థలు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు.ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని



వంశీకృష్ణ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత, ఫిర్యాదుల పరిష్కారానికి సమర్థవంతమైన వ్యవస్థ, అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఓటర్లు తమ పేర్లు, నమోదు స్థితి, ఓటర్ల జాబితాలో మార్పులకు సంబంధించిన వివరాలను ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్ ద్వారా తెలుసుకునే సదుపాయాలను మరింత అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.భారత ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ప్రతి పౌరుడి గొంతుకకు ప్రాధాన్యత ఉండాలని ఎంపీ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివాదాలు, సీఈసీకి సంబంధించి వస్తున్న ఆరోపణలపై సమగ్రంగా స్పందించి, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడం అందరి బాధ్యతని గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

## వందన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ నేతల హాజరు

సర్పంచ్‌కు శాలువాతో సన్మానం..

శుభాకాంక్షలు తెలిపిన విశ్వప్రసాద్‌రావు, ఆత్రం సక్కు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 2 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని సాలెగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ కుమురం వందన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు హాజరై సర్పంచ్ వందనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వందనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మసాదే చరణ్, నిమ్మల మహేష్‌గౌడ్, రఫీక్, శ్రీనివాస్, కిసాన్‌గౌడ్, బందు రవి తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ వందనకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిరేవు పద్మల్‌పురి కాకో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**దండేపల్లి, అక్టోబర్ 02(ప్రజాజ్యోతి)**దండేపల్లి మండలంలోని గుడిరేవు శ్రీ పద్మల్‌పురి కాకో అమ్మవారి ఆలయాన్ని ఖానాపూర్ శాసనసభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయాభివృద్ధి, భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై సుదీర్ఘంగా చర్చించారు. దండారి ఉత్సవాలు, పుష్కర ఘాట్ ఏర్పాటుపై సమీక్ష ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా ఇక్కడ జరిగే దండారి ఉత్సవాలకు తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి కూడా ఆదివాసీ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని పేర్కొన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గుడిరేవు సమీపంలో నూతనంగా పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను గుర్తించామని, ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# వంతెన పూర్తయ్యేదెప్పుడు?

**గుండి--బోర్డు బీటీ రోడ్డుతోనైనా రవాణా సమస్య తీర్చాలని వినతి**





**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం లోని గుండి గ్రామ రవాణా సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని సమస్యలను వివరించారు. గుండి గ్రామంలోని పెద్దవాగుపై 2006--07లో ప్రారంభమైన వంతెన నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. వర్షాకాలంలో రాకపోకలకు మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయంగా గుండి నుంచి బోర్డు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. బీటీ రోడ్డు నిర్మాణం జరిగితే గుండి గ్రామస్థులకు రాకపోకలు సులభమవడంతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయ అవసరాల కోసం సమీప ప్రాంతాలకు వెళ్లేందుకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మోహర్లే విశ్వనాథ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దాన్పెల్లి శ్యాంరావు, వార్డు మెంబర్ల ఫోరం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు బట్టుపల్లి ప్రవీణ్‌చారి, గుండి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలే సంతోష్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోట రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్, సొంగ్డే సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడే అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



**ఘనంగా 72వ వన్య ప్రాణి వారోత్సవాల్లో**

**ఎఫ్‌డీఓ కదారి అనితపిలుపు**



**ఖానాపూర్ అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి )** ప్రకృతి సౌందర్యాన్ని పర్యావరణాన్ని సంరక్షించే అడవులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి కదారి కుమారి అనిత అన్నారు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో తెలంగాణ అటవీశాఖ ఆధ్వర్యంలో 72వ వన్య ప్రాణి సప్త వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం ప్రాంగణంలో ఎఫ్‌డీఓ కదారి అనిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖానాపూర్ డివిజన్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, కడం, ఉడుంపూర్, తాండ్ర అటవీ క్షేత్రాల సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, పచ్చ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడ అటవీశాఖ అధికారులు, సిబ్బంది కలిసి భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీఓ కదారి అనిత మాట్లాడుతూ, వన్యప్రాణుల సంరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని, అడవులు-వన్యప్రాణుల మనుగడలోనే మానవాళి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ?ర్యాలీ మార్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. వన్యప్రాణులను కాపాడుకోవడంతో పాటు విస్తృతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అక్కడి నుండి కొమరం భీమ్ చౌరస్తా మీదుగా తర్లపాడు గ్రామానికి చేరుకోగా, సర్పంచ్ పోలంపల్లి సచిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామీణులు, అటవీ సమీప ప్రజలు వన్యప్రాణుల రక్షణలో అటవీశాఖకు సహకరించాలని ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ ప్రజలను కోరారు.

**అటవీ శాఖ అధికారులకు సత్కారం**

అనంతరంగ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ సచిన్, ఉపసర్పంచ్ నరసయ్యలు అటవీశాఖ అధికారులను శాలువాలతో సత్కరించారు. సత్తెనపల్లి మీదుగా తిరిగి ఎఫ్‌డీఓ కార్యాలయానికి చేరుకున్న అనంతరం విలేకరులతో ఎఫ్‌డీ ఓ అనిత మాట్లాడారు. ప్రజలు, అటవీశాఖ సమన్వయంతో పనిచేసినప్పుడే వన్యప్రాణులు, అడవుల సంరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలను అతిక్రమించి, వేట లేదా అటవీ నిర్మూలనకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్టోబర్ 2 నుండి 8వ తేదీ వరకు సప్త వారోత్సవాలలో భాగంగా వన్యప్రాణుల సంరక్షపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ అనిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, కడం, ఉడుంపూర్, తాండ్ర అటవీ క్షేత్ర అధికారులు కె. కిరణ్ కుమార్, కల్పన దేవి, గీత రాణి, శ్రీనివాస రెడ్డి, వాణి, డిప్యూటీ క్షేత్ర అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. పచ్చదనం పరిశుభ్రత కలకాలం ఉండాలంటే అడవిని వన్యప్రాణులను కాపాడాలని సందేశాన్ని ఈ ర్యాలీ ద్వారా అటవి శాఖ అధికారులు కల్పించారు

## నంబాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**ఆసిఫాబాద్, అక్టోబరు 2, ప్రజాజ్యోతి:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నంబాల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ రత్నం లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, ఆయన పాటించిన సత్యం, అహింసా సిద్ధాంతాలను స్మరించుకున్నారు. గ్రామంలో గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల మధ్య ఐక్యత, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రత్నం ఆనంద్‌రావు, ఉపసర్పంచ్ పాగిడి విజయ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యురాలు రాజేశ్వరి, స్కాలర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కారోబార్ వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

**జాబితా సవరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి**

**వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు: ఆత్రం సుగుణక్క**

**ఆసిఫాబాద్, అక్టోబరు 2 ప్రజా జ్యోతి** అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కోరారు. ఓటరు జాబితా సవరణలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా పాతకాలానికి సంబంధించిన ఆధారాలు సమర్పించాల్సి రావడంతో కొంతమంది యువతకు ఓటు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. అర్హత నిర్ధారణకు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కోరారు. ఓటు నమోదు, జాబితా సవరణ, అభ్యంతరాలు, దరఖాస్తుల విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు హక్కు పరిరక్షణ, ఓటరు జాబితాపై అవగాహన కల్పించేందుకు వారం రోజుల పాటు గ్రామాలు, పట్టణాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలతో కలిసి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**పారదర్శకంగా ప్రక్రియ**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైందని సుగుణక్క అన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటరు జాబితా తయారీ, సవరణ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా కొనసాగాలని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యామ్‌నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, వాంకిడి మండల అధ్యక్షుడు మెంగాజీ, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, మాజీ మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ, ఉపసర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే, బంబర సర్పంచ్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణతో పాటు సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలే నేటి తరానికి మార్గదర్శకం

## కాంగ్రెస్ పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్

**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజా జ్యోతి):** సత్యం, అహింసా సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు విశేష కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చెన్నూరు పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్ పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం చెన్నూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, అహింస, సత్యాగ్రహ మార్గంలో మహాత్మా గాంధీజీ సాగించిన పోరాటం ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఎలాంటి హింసకు తావులేకుండా సత్యం, అహింసా సిద్ధాంతాలతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపించిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ చూపిన మార్గాన్ని నేటి తరం ఆచరించడం ద్వారా సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యత మరింత బలోపేతమవుతాయని,గాంధీజీ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నాయకపు వినయ్, కౌన్సిలర్లు అంబటి శంకర్, పెండ్యాల సాగర్, చెన్నూరి స్వప్న రాజేష్, సుద్దపల్లి సునీత సుశీల్, సుంకరి



శిరీష సంతోష్, ఎండీ నజ్మా అమీర్, కొమ్మెర విజయలక్ష్మి బ్రహ్మయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాహిర్, సాధన బోయిన కృష్ణ, తనుగుల సరోజన రవి, కాంగ్రెస్ పార్టీ చెన్నూరు పట్టణ కన్వీనర్ లింగంపల్లి మహేష్, పాతర్ల నాగరాజు, చింతల శ్రీనివాస్, పెండ్యాల శ్రీకాంత్, చెన్న వెంకటేష్, కొండ వెంకన్న, ఎండీ సుల్తాన్, ఎండీ అన్వర్, తగరం కృష్ణ, రమేష్ కోమటిపల్లి, పెద్దకొండ ప్రశాంత్, పెద్దకొండ నరేష్, ఎస్కే ఆతీఫ్, రమేష్ రెడ్డి, భోగి మధు, ఎండీ వసీం, ఎండీ సలీం, ఎండీ వహీద్, కడవండి మహేష్, జడల మల్లేష్, అలీ, మద్యల సురేష్, రసపక శ్రీశైలం, చింతల లక్ష్మణ్, సైదుల రమేష్, కొల్లూరి రాజన్న, నవీన్, సచిన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండి వంతెన సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని వినతి



**ఆసిఫాబాద్, అక్టోబరు 2, ప్రజా జ్యోతి:** గుండి గ్రామానికి రాకపోకలకు కీలకంగా ఉన్న వంతెన సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని గుండి గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. బంబర నుంచి హైదరాబాద్‌కు ముఖ్యమంత్రిని కలిసేందుకు పాదయాత్రగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులను గురువారం గుండి గ్రామంలో వారు కలిసి సమస్యను వివరించారు. వంతెన సమస్యతో గ్రామస్థులు నిత్యావసర పనులు, విద్యార్థుల రాకపోకలు, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు, అత్యవసర వైద్య సేవలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని పేర్కొన్నారు. వంతెనకు నిర్మాణం లేదా మరమ్మతులు చేపట్టి గ్రామస్థుల రాకపోకలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని పాదయాత్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

## గాంధీ ఆశయాల బాటలో దీపాయిగూడ పల్లెబాట

### ఘనంగా గ్రామసభ, స్వచ్ఛతే ధ్యేయంగా గ్రామస్తుల అడుగులు

### గ్రామ అభివృద్ధే దేయం సర్పంచ్ నరేంద్ల మౌనిష -నితిన్ రెడ్డి

**అదిలాబాద్ టౌన్,అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి )** జైనథ్ మండలం దీపాయిగూడలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం మిక్కిలి ఉత్సాహంగా, భక్తిభావంతో జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, సర్పంచ్ నరేంద్ల మౌనిష నితిన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో నితిన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్య, అహింసా మార్గాల గురించి ప్రసంగించారు. గ్రామంలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిజ్ఞ చేశారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులపై చర్చించి, అందరి సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి స్వామి, ఏఈఓ సౌజన్య, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు డి. శ్రీనివాస్ ఎం. శ్రీనివాస్ మాజీ సర్పంచ్ బొల్లి గంగన్న,మాజీ ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అండాలమ్మ కాలనీలో గాంధీజీ విగ్రహానికి పుష్కూర్ రామ్మోహన్ రావు నివాళులు



**మంచిర్యాల, 2,అక్టోబర్ (ప్రజా జ్యోతి):**మహాత్మా గాంధీజీ ఆశయాలు, అహింసా మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఫిలిం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుష్కూర్ రామ్మోహన్ రావు అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అండాలమ్మ కాలనీలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీజీ అహింసా మార్గంలో సాగించిన పోరాటాలు, నిరాహార దీక్షలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు, నిధులు, నియామకాలు, ఉద్యోగాల విషయంలో అన్యాయం జరుగుతోందని గుర్తించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సుదీర్ఘ పోరాటం చేశారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఉద్యమాలు చేపట్టి, నిరాహార దీక్షలతో సహా వివిధ రూపాల్లో పోరాటం సాగించారని అన్నారు. సుమారు 14 ఏళ్ల ఉద్యమం అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్మా గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడినట్లే, కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని రామ్మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పల్లె భూమేష్, హాజీపూర్ గ్రామ సర్పంచ్ మాధవరపు శ్రీలత రామారావు, డబ్ల్యూసీడీఎస్సీ మంచిర్యాల జిల్లా మాజీ చైర్మన్ అత్తి సరోజ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ ఎడ్ల శంకర్, మాజీ కౌన్సిలర్ తాజుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు ఉమాదేవి, గంగులు, షఫీ, వెంకటేష్, అజీమ్, శంకర్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు గాంధీజీ మార్గం అందరికీ ఆదర్శనీయం

**--ఘనంగా మహాత్ముని 157వ జయంతి ఉత్సవాలు**



**నేరడిగొండ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు అట్టహాసంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కుమారిగ్రామంలో...కుమారి గ్రామంలో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, పంచాయతీ కార్యదర్శి దత్త హరి, కారోబార్ రాజు, విజీఎస్ రాజేశ్వర్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.లకంపూర్, తేజపూర్ గ్రామాల్లో...మండలంలోని లకంపూర్ గ్రామంలో సర్పంచ్ ఎడమకి సుజాత గంగాధర్, తేజపూర్ గ్రామంలో సర్పంచ్ వసుంధర నవీన్ ల ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు.

# నర్సాపూర్-బి లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



గ్రామసభ సదస్సు



**ఉట్నూర్, అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి )**ఉట్నూర్ మండలం నర్సా పూర్-బి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ పేరకుమ్రా గంగా రాం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్లాన్ లో భాగంగా వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ (వి బి -జి, రామ్ జి) చట్టం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను గుర్తించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఈఓ తౌఫీక్ సూచించారు. బాల్యవివాహ రహిత భారత్ పై కార్యదర్శి సచిన్ సిస్లే అవగాహన కలిగిస్తూ, 18 ఏళ్ళ లోపు బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఆడపిల్లలను చదివించాలని తెలిపారు. అలాగే స్వచ్ఛ సర్వేక్షణ్ 2026- స్వచ్ఛతా హి సేవా ద్వారా గ్రామంలో పరిశుభ్రత, చెత్త వేరు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై తీర్మానం చేశారు. గ్రామాన్ని నశా ముక్త్, బాల్య వివాహ రహిత, స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ గంగారాం ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చహకతి బాపురావు, కార్యదర్శి సచిన్ సిస్లే, వార్డు మెంబర్లు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాల బాటలో గౌరపూర్ పల్లెబాట

## ఘనంగా గ్రామసభ, స్వచ్ఛతే ధ్యేయంగా గ్రామస్తుల అడుగులు



**ఉట్నూర్,అక్టోబర్ 2 ( ప్రజా జ్యోతి )**ఇంద్రవెల్లి మండలం గౌరపూర్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం మిక్కిలి ఉత్సాహంగా, భక్తిభావంతో జరిగాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, సర్పంచ్ కోవ లాల్ షావ్, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో లాల్ షావ్ మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్య, అహింసా మార్గాల గురించి ప్రసంగించారు. గ్రామంలోని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, స్వచ్ఛ భారత్ మిషన్ కింద గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి ప్రతిజ్ఞ చేశారు.రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులపై చర్చించి, అందరి సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుగ్నక్ నీలాబాయి పంచాయతీ కార్యదర్శి పవార్ ప్రవీణ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్డి (కె)లో ఘనంగా జల మహోత్సవం వేడుకలు




**సోనాల, అక్టోబర్ 02 ( ప్రజాజ్యోతి )**:సోనాల మండల పరిధిలోని పార్డి (కె) గ్రామంలో శుక్రవారం జల మహోత్సవ్ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు ఘనంగా జరిగింది. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల మరియు ప్రతి ఒక్కరూ సాగునీరు, తాగునీటిని పొదుపుగా వాడుకోవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రత్నాకర్ రావు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా నీటిని వృథా చేయకుండా ప్రతి ఇంట్లోనూ ఇకుడు గుంతలు (రాంపిట్స్) నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, దీంతో భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అరికట్టవచ్చని పేర్కొన్నారు. చెరువులు, కుంటలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని స్పష్టం చేశారు.ఈ జల మహోత్సవ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్, పంచాయతీ కార్యదర్శి ఆమనిక, వార్డు సభ్యులు, అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి..



**సోనాల, అక్టోబర్ 02 ( ప్రజాజ్యోతి )**:సోనాల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న మాట్లాడుతూ శాంతి,సత్య గ్రహాలు, అహింస వారి మార్గాలన్నారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న, సోనాల టౌన్ ప్రెసిడెంట్ కసిరే పోతన్న, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ మహిమూద్, ప్రధాన కార్యదర్శి లు సుదర్శన్, రాందాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడర్ల శ్రీనివాస్, పరశురాం, శివ, కాకాజీ ,చంద్రకాంత్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీల ఎన్నిక



**సోనాల, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలో బిజెపి మండల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సోనాల మండల బీసీ మోర్చా అధ్యక్షుడిగా కేసిరే పోతన్న, ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులుగా జాదవ్ గులాబ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గా వగమరే అశోక్ , పట్టణ అధ్యక్షులు గా బాశెట్టి రమేష్, జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి ముస్తాపూర్ అశోక్ మరియు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి జీవీ రమణ బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది.

## గాంధీ జయంతి సందర్భంగా గ్రామాల్లో గ్రామసభ నిర్వహించిన

ఎంపీడీవో రాథోడ్ రాధా



**ఖానాపూర్ అక్టోబర్ 2( ప్రజా జ్యోతి )** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఖానాపూర్ మండలంలోని బావా పూర్ (ఆర్) రాజూరా గ్రామపంచాయతీ గ్రామసభ శుక్రవారం నిర్వహించారు హాజరైన ఎంపీడీఓ రాధా రాథోడ్ గ్రామ సభలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను చేసుకోవాలని,జలసిరి లో భాగంగా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని తెలిపారు గ్రామపంచాయతీలో విద్యార్థులకు పాఠశాలకు ప్రహరీ గోడ అంగన్వాడి భవనము నిర్మించినందుకు సర్పంచ్ ను ప్రశంసించారుఅనంతరం ఎంపీడీవో సర్పంచులు స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రంచేశారు కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ రాజేశ్వర్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి వి డి సి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంకోలి లో గాంధీ జయంతి వేడుకలు


గ్రామసభ సదస్సు




**ఆదిలాబాద్ టౌన్,అక్టోబర్ 2 (ప్రజాజ్యోతి)** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మడవి కిషన్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, తాగునీటి వినియోగం తదితర అంశాలపై చర్చించారు. గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకం పనుల్లో భాగంగా ఉపాధి కూలీలకు 125 రోజుల పని కల్పించే విధంగా మూడు సంవత్సరాల ప్రణాళికను రూపొందించే అంశంపై చర్చించారు. అలాగే మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు హాజరై స్వచ్ఛమైన తాగునీటి ప్రాధాన్యత, నీటిని పొదుపుగా వినియోగించు కోవాల్సిన అవసరంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నీటి వృథాను అరికట్టి ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా నీటిని వినియోగించాలని సూచించారు. ఈ గ్రామసభలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఉపసర్పంచ్ దండ్ల దత్తు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, డీసీసీ ఉపాధ్యక్షుడు సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలల సంక్షేమ శాఖకు చెందిన సిబ్బంది, సఖి కేంద్రం ప్రతినిధులు పాల్గొని తమ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

## రాథోడ్ బాపురావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన మంగల్ మోటా గ్రామస్తులు

**నేరడిగొండ అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** మండలంలోని మంగల్ మోటా గ్రామంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలో పార్టీలో చేరారు. బాపురావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం:**

ఈ సందర్భంగా రాథోడ్ బాపురావు మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, వ్యవసాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రేణులకు సూచించారు. మంగల్‌మోటా గ్రామానికి త్వరలోనే గ్రావెల్ రోడ్డు వేయిస్తానని, హనుమాన్ ఆలయం ముందు షెడ్డు నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

**బాపురావు సేవలను గుర్తుచేసుకున్న స్థానికులు:**



గతంలో రాథోడ్ బాపురావు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేపట్టిన రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని స్థానికులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రాబోయే రోజుల్లో కూడా మంగల్‌మోటా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, మండల నాయకులు, మంగల్‌మోటా గ్రామ పటేళ్లు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి



**బోథ్, అక్టోబర్ 2 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజానికి గాంధీజీ సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరంలో భారతీయు లందరినీ ఏకతాటి పైకి తీసుకొ చ్చిన ఘనత ఆయనదేనని తెలిపారు. స్వాతంత్ర సముపార్జనలో ఆయన త్యాగం ఎనలేనిదని కొనియా డారు. ఆయన చూపిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డ్ మెంబర్ రూప ప్రవీణ్, బిఆర్ ఎస్, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, రాయిపల్లి రమాకాంత్, కస్తూరి శ్రీకాంత్, కస్తూరి రాజు విట్టల్, జటల రవి, కస్తూరి వంశీ, రాయపల్లి మధుకర్, రావుల సుభాష్, కస్తూరి శ్యాంసుందర్, జడల శ్రీధర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నేరడిగొండ, అక్టోబర్ 02 (ప్రజాజ్యోతి):** 33 కేవీ నేరడిగొండ ఫీడర్‌లో అత్యవసర మరమత్తుల పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈరోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నేరడిగొండ, వాడూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.మరమ్మతు పనుల నేపథ్యంలో ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు, ప్రజలు విషయాన్ని గమనించి విద్యుత్ అవసరమైన పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యేందుకు ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## గిరిజన ప్రాంతాల అభివృ ద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఎస్ డి ఎఫ్ నిధులతో రూ. 55 లక్షలతో కమ్యూనిటీ షెడ్ల నిర్మాణాలకు భూమిపూ జ**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రూరల్ మండలంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే, ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ షెడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. చించు ఘాట్, పండిరిలోద్ది, అంకాపూర్, లోహారా, టిప్పా గ్రామాల్లో రూ.5 లక్షల చొప్పున, హట్టి గుట్టలో రూ.5 లక్షలు, లిం గుగూడలో రూ. 25 లక్షలు కలిపి మొత్తం రూ.55 లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ చేసినట్లు ఎ మ్మెల్యే తెలిపారు.గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రహదారులు, విద్యుత్, తాగునీ




రు తదితర మౌలిక వసతు లను దశలవారీగా కల్పిం చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల ఏ ర్పాటైన గిరిజన కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు, ఇతర ప్రా థమిక సదుపాయాలు పూ ర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాలకు త్వరలోనే అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.గిరిజన యువతకు నైపు ణ్యాభివృద్ధి ఎంతో కీలకమ ని పేర్కొన్న ఎమ్మెల్యే, పరిశ్ర మలకు అవసరమైన నైపు ణ్యాల్లో శిక్షణ అందించి, ఆదిలాబాద్‌లో రానున్న పారి శ్రామిక అభి వృద్ధిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు



తీసుకుంటామని తెలిపారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదు పాయాల కల్పన కోసం తన వంతు కృషి నిరంతరం కొన సాగుతుందని ఎమ్మెల్యే పా యల్ శంకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాకర్ నాయకులు కార్తీక్ విశాల్ ముకుంద, విట్టల్ ముకుంద, గ్రామ పటేళ్లు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ధ్యేయం

## 'పెహచాన్' సంస్థ ప్రతినిధులు, ప్రచారకర్త సెహర్ హష్మీ
## అక్టోబర్ 3న (నేడు) కలెక్టరేట్ లో 'బియాండ్ ది హొరైజ న్'

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి)**సమాజంలో మానసిక ఆరో గ్యంపై ఉన్న అపోహలు, విముఖతను తొలగించి, యువతలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా 'బియాండ్ దిహొరైజన్: ఎ రైడ్ ఫర్ రెసిలియన్స్' జాతీయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు 'పెహచాన్' సంస్థ ప్రతినిధులు, మానసి కఆరోగ్య ప్రచారకర్త సెహర్ హష్మీ తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా అక్టోబర్ 3న మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక ముఖాముఖి, విలేకరుల సమావేశం నిర్వహించనున్నట్లు వెల్ల డించారు. మానసిక సమ స్యల నుంచి తాను కోలుకున్న అనుభవాలను ఆధారంగా చేసుకుని ప్రజలకు, మా నసిక ఆరోగ్య నిపుణులకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు సెహర్ హష్మీ తెలిపారు. భావోద్వేగ ఆందోళనలు, స్వీయకరుణ, మానసిక దృఢత్వం వంటి అంశాలపై ఎలాంటి భయం సంకోచం లేకుండా స్వేచ్ఛగా చర్చించే వాతావరణాన్ని కల్పించడమే ఈ యాత్ర ఉద్దే శమని పేర్కొన్నారు. ఈ ప్రచార యాత్రను ఆగస్టు 20న న్యూఢిల్లీలో ప్రముఖ నటి, మానవతావాది షర్మిలా ఠాగూర్ ప్రారంభించారని తెలిపారు. న్యూఢిల్లీ నుంచి కన్యాకుమారి వరకు, తిరిగి ఢిల్లీ వరకు 50కి పైగా ప్రధాన నగరాల మీదుగా 58 రో



జులపాటు యాత్ర కొనసా గుతుందని చెప్పారు. పెహచాన్' సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలు, పరిపాల నా కేంద్రాల్లో 100కు పైగా అవగాహన సదస్సులు నిర్వహించి వేలాది మంది విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. యువత మానసిక సంక్షేమం కోసం చేపడుతున్న ఈ కార్య క్రమానికి మీడియా ప్రతినిధులు హాజరై విజయవంతం



చేయాలని, మానసిక ఆరోగ్యంపై అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని 'పెహచాన్' బృందం కోరింది.

# జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** ఖైదీల సంక్షేమం, సంరక్షణే ప్రభుత్వ ధ్యేయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా జైలులో నిర్వహించిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి.ఐ.జి. ఎం. సంపత్, ఎస్పీ అఖిల్ మహా జన్ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హా జరై కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ, జైళ్ల లోని ఖైదీల పునరావాసం, వారి లో సానుకూల పరివర్త న తీ సుకురావడానికి అధికారులు నిరంతరం కృషి చే యాలని అన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పుల వల న కుటుంబాలకు దూరంగా ఉండడమే కాకుండా మాన సికంగా, ఆర్థికంగా నష్టపో వడం జరుగుతుందని వెల్ల డించారు. ప్రతిరోజు యోగ, పుస్తక పఠనం వంటివి దిన చర్యగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. జైలు జీవితం ఖైదీల జీవితాల్లో మార్పునకు వేదిక కావాలని, సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని సూచించారు. వరంగల్ రేంజ్ ప్రిజన్స్ డి. ఐ.జి. ఎం. సంపత్ మాట్లాడుతూ, ఖైదీలలో నైతిక విలువలను పెంపొందించ డానికి, వారు సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి జైలు అధికారులు చేస్తున్న సేవలను కొనియా డారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరస్థుల పునరావాసంలో పోలీసు, జైళ్ల శాఖల సమన్వయం ఎంతైనా అవసరమని అన్నారు. అనంతరం ఖైదీల సంక్షేమ దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఖైదీలకు ముఖ్య అతిథులు బహుమ తులు అందజేశారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా జైలు సూ పరింటెండెంట్ పి. గోపిరెడ్డి, డిఎంహెచ్ఓ సాధన, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. హుస్సేన్, జైలర్ ఎన్. చంద్రశేఖర్, ఖైదీలు, జైలు అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబరు 2:(ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల సమస్యలు, పీఆర్సీ అమలు అంశాలను రానున్న అసెంబ్లీ సమావేశా ల్లో ప్రస్తావిస్తానని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. పిఆర్ టి యు టి ఎస్ ఆదిలాబాద్ జిల్లా అ ధ్యక్షుడిగా కొమ్ము కృష్ణకు మార్, జిల్లా ప్రధాన కార్యద ర్శిగా ఎస్. వినోద్‌రెడ్డి ఎన్ని కైన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే వారిని ఘనంగా సన్మానించి అభినందించా రు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ. ఉపా ధ్యాయుల సంక్షేమం కోసం పిర్ టి యు టి ఎస్ నిరంత రం పోరాటం చేస్తున్న సంఘ మని అన్నారు. ఉపాధ్యా యుల సమస్యల పరిష్కా రంతో పాటు అనేక ప్రభుత్వ ఉత్తర్వులు సాధించడంలో సంఘం పోషించిన పాత్రను గత 30 ఏళ్లుగా తాను ప్ర త్యక్షంగా చూస్తున్నానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఉ పాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలు, పీఆర్సీ తదితర అంశాలపై అసెంబ్లీ లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్. వినోద్‌రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపా రు. ఉపాధ్యాయుల సమ స్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తా ననిమ్మమ పేర్కొన్నారు.

# లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యం





**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**జాతీయ స్థాయిలో 'మిస్ ఎర్త్ వాటర్ ఇండియా 2026' విజేత ప్రీతి ముండేకు ఘన సన్మానం**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** జిల్లాలోని మారుమూలప్రాంతంలోని ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి, జాతీయ స్థాయిలో 'మిస్ ఎర్త్ వాటర్ ఇండియా 2026' కిరీ టాన్ని కైవసం చేసుకున్న ప్రీతి ముండే విజయం జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్ర వారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్ర మంలో ఎంపీ గోడం నగేష్, ఎస్పీ అఖిల్ మహాజన్, ము న్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనుషాలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మిస్ ఎర్త్ వాటర్ ఇండియా 20 26' ప్రీతి ముండేతో పాటు ఆమె తల్లిదండ్రులు ఉమ- ప్రహ్లోద్‌లను అతిథులు ఘనంగా సన్మానించి అభినందన లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా యువతు లు ప్రీతిని రోల్ మోడల్‌గా తీసుకుని వారు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అందంతో పాటు ఆరోగ్యం సైతం చాలా ముఖ్యమని, తమ ప్రస్తుత స్థితి గురించి ఆలోచించకుండా లక్ష్యం వైపు ముందుకు సాగితే విజయం ఖచ్చితంగా సాధ్య మవుతుందని సూచించారు. కుటుంబం నుంచే గొప్ప విజయగాథలు బయలు దేరుతాయని ఆయన తెలిపారు. ఎంపీ గోడం నగేశ్ మా ట్లాడుతూ, ఇంద్రవెల్లి మండ లం హిరాపూర్ గ్రామానికి చెందిన ప్రీతి ముండే జాతీ య స్థాయి వేదికపై జిల్లా పే రును నిలబెట్టారని కొని యాడారు. చదువుతో పాటు సంస్కృతి, పురాణాలు, ఇతిహాసాలపై ఆమెకు ఉన్న విస్తృత అవగాహనే విజయాలకు బాటలు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, హీరాపూర్ గ్రామ స్థులు, తదితరులు పాల్గొ న్నారు.

## మహాత్ముడి ఆశయాలను ఆచరించడమే ఘన నివాళి

**కూకట్‌పల్లి :** మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్ నంబర్?1లో గాంధీజీ విగ్రహానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రను అధికారులు గుర్తుచేసుకున్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిజాయితీ, బాధ్యతాయుతమైన విధానాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ), మేనేజర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది గాంధీజీకి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ :** బతుకమ్మ పండుగ సందర్భంగా సీతారాంపూర్ 23వ డివిజన్ బృందావన్ కాలనీలో పేద మహిళలకు కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ ప్రజల సంతోషంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు అండగా నిలిచి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు ఇక రిటైర్మెంటేనా?

**సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల భూదోపిడి ఆధారాలు చూపించలేదన్నదే బిఆర్ఎస్ నాయకుల బాదట**

**ముందున్నది మొసళ్ల పండగ**

**కరీంనగర్ :** సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ భారీ సక్సెస్ కావడంతో బిఆర్ఎస్ నాయకులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ముఖరంపురలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రాబోయే రోజుల్లో సిరిసిల్లను కాంగ్రెస్ గెలుచుకోవడం ఖాయం ఇక్కడి నుండి మంత్రి పదవి ఇస్తామని ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని మొత్తం మీద భవిష్యత్తులో బిఆర్ఎస్ గెలిచే అవకాశం లేకున్నా ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులంతా కలిసి కేసీఆర్ ఇక రటైర్మెంటే అని చెప్పకనే చెప్పారని నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ అందుకే ఫాంహౌస్ లో నుండి బయటకు రావడం లేదని అన్నారు. ఒకవైపు బీఆర్ఎస్ నాయకుల భూదోపిడి పై విచారణ జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల మీటింగులో ఆధారాలు చూపించలేదని బిఆర్ఎస్ నాయకులు బాద పడుతున్నారని అన్నీ ఆధారాలు ప్రజల ముందు ఉంచుతారని ముందున్నది మొసళ్ల పండుగ బిఆర్ఎస్ నాయకులకు ఎందుకంత తొందర అని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఈ విలేఖరుల సమావేశంలో జీడి రమేష్, ఎండి చాంద్, ముక్క భాస్కర్, మహమ్మద్ భారీ, కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్, అస్తపురం రమేష్, బషీర్, సాయిరాం, మాసుం ఖాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడరీ ఫోటోను కేంద్ర మంత్రి బండి సంజయ్ కు అందజేత..

**జమ్మికుంట :** గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, పర్యటనలో బాగంగా జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా భాను టైలర్ నిర్వాహకులు భాను, శిరీష, అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్,లు కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ పై వేసిన బండి సంజయ్ కుమార్, పోటోను వారికి జ్ఞాపికగా అందజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగాడి కృష్ణారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, జీడి మల్లేశం, కొలకాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీజీ కి, లాల్ బహదూర్ శాస్త్రి కి ఘన నివాళులు అర్పించిన ఎం.పీ, ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఆదిలా బాద్ శాసన సభ్యులు పా యల్ శంకర్ తో కలిసి ఆదిలాబాద్ లోని స్థానిక గాంధీ చౌక్ లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మునికి పూల మాలలు వేసి ఘణంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ పోరాటం శాంతి అహింస మార్గాన్ని అవలంబించి దేశ స్వాతంత్రంలో మహాత్ముని పాత్ర విలువైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో బిజె పి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందు, లాలామున్నా, అశోక్, జోగు రవి, రాకేష్, శ్రీకాంత్, సతీష్ గంట జీవ న్, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసిన జిల్లా కలెక్టర్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 2, (ప్రజా జ్యోతి)** అహింసను ఆయుధంగా, సత్యమే మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్ర వారం స్థానిక గాంధీ పార్కు లో గాంధీ విగ్రహానికి పాలా భిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మార్కెట్ క మిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డి వైఎస్ఓ దయానంద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగ దీశ్వర్ గౌడ్, మెప్మా పిడి రా జు, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, త దితరులు.

**అదునపు కలెక్టర్.....**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శుక్ర వారం స్థానిక పెన్ గంగా భ వన్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గాంధీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఏవో వర్ణ, కలెక్టరేట్ పర్యవేక్షక అధికారులు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.